COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
**తేది : 07 మే, 2021.**

**డెయిరీల ఆస్తులను అమూల్‌కు లీజుకివ్వాలనే ఆలోచనను విరమించుకొని సహకార డెయిరీలను పటిష్టం చేయాలి.**

రాష్ట్రంలో మూతబడిన డెయిరీల ఆస్తులన్నీ అమూల్ కంపెనీకి లీజుకివ్వాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకొని సహకార డైరీలను బలోపేతం చేయాలని భారతకమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

దశాబ్దాలుగా పాడిరైతుల సహకారంతో కో-ఆపరేటీవ్ సొసైటీలుగా ఏర్పడి సహకార డెయిరీలు వందల కోట్ల ఆస్తులు కలిగి ఉన్నాయి. నిర్వహణ లోపం, ప్రభుత్వ తప్పుడు విధానాలు వంటి కారణాలతో అనేక జిల్లాల్లో సహకార డెయిరీలు మూతబడ్డాయి. కొన్ని డెయిరీలను కంపెనీలుగా మార్చారు. వాటిని సహకార రంగంలో పునరుద్ధరించాలి. అమూల్ సహకారంతో మూతపడ్డ, నష్టాల్లో ఉన్న డెయిరీలను పటిష్టం చేయడానికి చర్యలు తీసుకోవాలి. సహకార డెయిరీలను సంస్థలను బలోపేతం చేయడానికి వెంటనే ఎన్నికలు నిర్వహించాలి. కానీ ప్రభుత్వం రైతుల ఆస్తులను అమూల్ కంపెనీకి లీజుకివ్వడానికి పూనుకోవడం మన రాష్ట్ర పాడి రైతుల ప్రయోజనాలను దెబ్బతీయడమే. దీనివల్ల రాష్ట్రంలో సహకార సంఘాలు మరింతగా బలహీనపడతాయి.

అందువలన ప్రభుత్వం వెంటనే అమూల్ సంస్థకు సహకార సంఘాల ఆస్తులను లీజుకివ్వాలనే ఆలోచనను విరమించుకొని రాష్ట్రంలోని సహకార డెయిరీలను బలపర్చాలని, వైఎస్సార్ కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానం ప్రకారం సహకార డెయిరీలకు పాలుపోసే రైతులందరికీ లీటరుకు రూ.4లు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి